ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి
ఆదివారం | 14 ఏప్రిల్, 2024 | పేజీలు : 05

## పోలీసుల ఫ్లాగ్ మార్చ్



**ప్రజాపక్షం / హుజురాబాద్ :** పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా కరీంనగర్ పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు హుజురాబాద్ మండలంలోని జూపాక, చెల్పూర్ గ్రామాలలో పోలీస్ ఫ్లాగ్ మార్చ్(కవాతు) నిర్వహించారు. ఈ సందర్భంగా హుజురాబాద్ టౌన్ సిఐ బొల్లం రమేష్ మాట్లాడుతూ ఎలక్షన్ కోడ్ ఉన్నందున వాట్సప్ గ్రూప్‌లలో అభ్యంతరకరమైన మెసెజ్‌లు షేర్ చేయకూడదని అన్నారు. శాంతి యుత వాతావరణంలో ఎన్నికలు జరగాలని అన్నారు. తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో 20 మంది సిఐఎస్‌ఎఫ్ ఆఫీసర్లు, జవాన్లు, ఎస్‌ఏటి టీం, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# అధికారం కోల్పోయినా బిఆర్‌ఎస్‌కు బుద్ధి రావడం లేదు



**ప్రజాపక్షం / ఆసిఫాబాద్ :** అధికారం కోల్పోయినా బీఆర్‌ఎస్ కు బుద్ధి రావడం లేదని రాష్ట్ర మంత్రి దనసరి అనసూయ సీతక్క విమర్శించారు. ఎంపి ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం జిల్లా కేంద్రంలోని ప్రేమల గార్డెన్ లో డిసిసి అధ్యక్షుడు విశ్వప్రసాద్ అధ్యక్షతన నిర్వహించిన నియోజకవర్గ స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఎంపి అభ్యర్థి సుగుణక్క ఖానాపూర్ ఎంఎల్‌ఏ వెడ్మ బొజ్జు తో కలిసి ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆదిలాబాద్ ఎంపి అభ్యర్థిని ఉద్దేశిస్తూ కెటిఆర్ చేసిన వ్యాఖ్యలకు కౌంటర్ వేశారు. కాంగ్రెస్ పార్టీ పేదలకు అండగా ఉండే పార్టీయేనని, బలుపు ఉన్నవారికి కాంగ్రెస్ టికెట్ ఇవ్వదన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో పేద సుగుణక్కని గెలిపించి దొరకు మరోసారి బుద్ధి చెప్పాలని కోరారు. దేవునితో బిజెపి రాజకీయం చేస్తుందని, అయోధ్యలో గుడి కట్టాను అని చెబుతున్న మోడీ ఎన్నిబడులు ప్రారంభించాడని చెప్పలేకపోవడం దారుణమన్నారు. దేవున్ని అందరం పూజిస్తామని కొత్తగా బిజెపి చేసేదేమీ లేదని, అక్షింతలు కాదు ఉద్యోగాలు ఇవ్వాలంటూ కేంద్ర ప్రభుత్వానికి చురకలంటించారు. ఆదిలాబాద్ వచ్చినప్పుడు మోడీ ఆదివాసి ప్రాంతానికి ఏమైనా హామీలు ఇస్తాడని ఆశపడ్డామని కనీసం ఈ ప్రాంతం గురించి మాట్లాడకపోవడం ఆ పార్టీకి ఉన్న చిత్తశుద్ధి చెబుతుందన్నారు. 75 సంవత్సరాల తర్వాత మహిళ అభ్యర్థికి అవకాశం వచ్చిందని, ఆమెను పార్లమెంట్ కు పంపించాలని కోరారు. దేశంలో బిజెపిని వ్యతిరేకించే నాయకులపై ఈడి దాడిలు చేయిస్తున్నారని, పక్కన మహారాష్ట్రలో అశోక్ చౌహన్ కు ఈడి నోటీసులు ఇచ్చి ఆయన బిజెపిలో చేరగానే రాజ్యసభ పదవి ఇచ్చారని ఆరోపించారు. బిజెపి తన ఇష్ట రాజ్యంగ ప్రస్తుత ఎన్నికలు అత్యధికంగా 70 రోజులు నిర్వహించడం దారుణం అన్నారు. రాజీవ్ గాంధీ తర్వాత ఆ కుటుంబానికి చెందిన వారెవరు ప్రధానమంత్రి కాలేదని, ఇది వారికి ఉన్న చిత్తశుద్ధిని తెలుపుతుందన్నారు.


ప్రస్తుతం రాహుల్ గాంధీకి అవకాశం ఇవ్వాలని కోరారు. ఎంఎల్‌ఏ వెడ్మ బొజ్జు మాట్లాడుతూ బిజెపి బిఆర్‌ఎస్ రెండు ఒకటేనా అన్నారు. జోడేఘాట్ అభివృద్ధిపై ఆ రెండింటికి ఎటువంటి పట్టింపు లేదని రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం రోజు అక్కడ ఆదివాసీల డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు మోక్షం వచ్చిందన్నారు. ఎంపి అభ్యర్థి సుగుణక్క మాట్లాడుతూ ఆడబిడ్డను కొంగు చాచి అడుగుతున్నానని, పేదరాలైన తనకు ఒక్క అవకాశం ఇవ్వాలని, ఒకింత ఉద్వేగానికి గురయ్యారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇంచార్జ్ శ్యాం నాయక్, జిల్లా నాయకులు బాలేష్ గౌడ్, అనిల్, ఆసిఫ్, చరణ్, మంగ, మునీర్, రమేష్, రాజేంద్ర కుమారి, కళావతి పాల్గొన్నారు.

## కదిలిన యంత్రాంగం
# ఒక్క రోజులో 234 టన్నుల ధాన్యం కొనుగోళ్లు




**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధిః** కరీంనగర్ జిల్లాలో ధాన్యం కొనుగోళ్ల దిస్థితిపై అధికార యంత్రాంగం కదిలివచ్చింది. శనివారం ప్రజాపక్షం దినపత్రికలో ' పది రోజులు దాటినా ఒక్క గింజ కొనలే' శీర్షికన ప్రచురితమైన కథనానికి అధికార యంత్రాంగం స్పందించింది. నిన్నటి వరకు 29 టన్నులు కొనుగోలు చేశామన్న అధికారులు ఒక్క రోజులోనే 234 టన్నుల టన్నుల ధాన్యం కొనుగోలు చేయడం విశేషం. శనివారం జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పలు కొనుగోలు కేంద్రాలను పరిశీలించి వేగవంతం చేయాలని ఆదేశించారు. ఈ మేరకు సివిల్ సప్లైస్ డీఎం రజినీకాంత్ జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేసిన 341 కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేసేందుకు చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. యాసంగిలో మద్దతు గ్రేడ్ ఏకు రూ.2203, కామన్ 2183 అందజేయడం జరుగుతుందని, మద్దతు ధరకు తక్కువ దళారులకు అమ్ముకోవద్దని సూచించారు. ఇప్పటివరకు 265 టన్నుల ధాన్యం సేకరించి మిల్లులకు రవాణా చేయడం జరిగిందని తెలిపారు.

## ఎన్నికల్లో పోలింగ్ శాతాన్ని
# పెంపొందించేందుకు ప్రత్యేక చర్యలు



**ప్రజాపక్షం/మంచిర్యాల టౌన్ :** లోక్‌సభ ఎన్నికలలో పోలింగ్ శాతాన్ని పెంపొందించేందుకు భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లాలో ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని మంచిర్యాల జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ బదావత్ సంతోష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 14వ తేదీ వరకు ప్రజాస్వామ్యంలో ఓటు ఆవశ్యకతపై వివరించడం , దివ్యాంగులు, వయోవృద్ధుల సంఘాల ప్రతినిధులతో హోమ్ ఓటింగ్, పోలింగ్ కేంద్రాలలో సౌకర్యాల కల్పనపై సమావేశాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ నెల 21వ తేదీ వరకు గేటెడ్ కమ్యూనిటీలు, ఆర్ డబ్ల్యు,ఎల ప్రతినిధులతో ఓటింగ్‌పై అవగాహణ కల్పించే అంశాలపై కార్యక్రమాలు నిర్వహించడం అలాగే 22 నుండి 28వ తేదీ వరకు సహాయ ఎన్నికల రిటర్నింగ్ అధికారుల ద్వారా ఎన్నికల భాగస్వామ్యంపై అవగాహణ కార్యక్రమాలు, స్వయం సహాయ సంఘాలు, జిల్లా సమాఖ్య, మండల సమాఖ్య ప్రతినిధులతో ప్రత్యేక సమావేశాలతో పాటు పారిశ్రామిక ప్రాంతాలు, ఇతర కార్యాలయాలలో సంఘ సమావేశాలు నిర్వహించి ఓటింగ్ శాతాన్ని పెంచే విధంగా చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ నెల 29నుండి మే 5వ తేదీ వరకు వాక్ టు పోలింగ్ స్టేషన్, 5కె రన్ కార్యక్రమాల ద్వారా బూత్ అవగాహణ బృందాలతో పోలింగ్ శాతాన్ని మెరుగుపరిచేందుకు చర్యలు తీసుకోవడంతో పాటు మే ఆరవ తేదీ నుండి 12వ తేదీ వరకు ఎన్ ఎస్ఎస్, ఎన్‌సిసి, భారత్ స్కౌట్స్, గైడ్స్‌లో విద్యార్థులతో వాట్సాప్ గ్రూపుల ద్వారా చాంబర్ ఆఫ్ కామర్స్‌తో అవగాహణ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. లోక్‌సభ ఎన్నికలను జిల్లాలో ప్రశాంతంగా నిర్వహించేందుకు భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు పూర్తి స్థాయి ప్రచార కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని జిల్లాలో 18 సంవత్సరాలు వయస్సు నిండిన ఓటరు జాబితాలో వివరాలు కలిగిన ప్రతి ఒక్కరు మే 13వ తేదీన జరగనున్న పోలింగ్‌లో పాల్గొని తమ ఓటు హక్కు ఖచ్చితంగా వినియోగించుకోవాలని కలెక్టర్ తెలిపారు.

# నాగులమ్మ జాతర మహోత్సవం..

**ప్రజాపక్షం/కోరుట్ల:** జగిత్యాల జిల్లా కోరుట్ల మండలం నాగులపేట గ్రామంలో ఉగాది తర్వాత వచ్చే పంచమికి ప్రతి ఏడాది జరిగే నాగులమ్మ జాతర మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ క్షేత్రం స్వయంభూగా వెలసిన నాగ క్షేత్రాలలో మరో కాశిహస్తిగా పేరుగాంచింది. అమ్మవారు భక్తులు కోరిన కోర్కెలు తీర్చుతూ భక్తుల కొంగు బంగారంగా మారింది అదేవిధంగా ఈ గ్రామంలో దాదాపుగా అందరి పేర్లలో నా అనే అక్షరం ఉండడం గమనార్హం జాతరలో భాగంగా ఉదయం నుండి పుణ్యాహావా చనం, నవగ్రహ సర్వతో భద్ర మండల రచన శివ పార్వతుల కళ్యాణం నిర్వహించారు. అమ్మవారిని కాంగ్రెస్ కోరుట్ల ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు, కోరుట్ల ఎంఎల్ఏ సంజయ్ , బీఆర్ఎస్ అభ్యర్థి బాజి రెడ్డి గోవర్ధన్, బీఆర్ఎస్ అధ్యక్షులు విద్యాసాగర్‌రావు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. పూజరులు వీరిని సత్కరించి, తీర్థ ప్రసాదాలను అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ గౌరవ అధ్య క్షులు రాజిరెడ్డి, సింగిరెడ్డి నారయణ రెడ్డి, అధ్యక్షులు సంగ భీమలింగం, కోశాధికారి కరిపే తిరుమల్, భాస్కర్ రెడ్డి, నర్సారెడ్డి, నాగరాజు, సాగర్, లక్ష్మీ నారాయణ, నారాయణరెడ్డి, శ్రీనివాస్, సుధాకర్, నవీన్‌రెడ్డి, బిసి సెల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గడ్డం వెంకటేష్ గౌడ్, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు జలపతిరెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొంతం రాజాం, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తిరుమల గంగాధర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణగౌడ్, మంతెన నర్సయ్య, మాజీ ఎంపిటిసి అరెల్లి వెంకటి, సింగిరెడ్డి నవీన్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి జక్కుల రాజాం, ఉపస ర్పంచ్ ఆరెల్లి స్వామి, పోతుగంటి శంకర్‌గౌడ్, మాజీ ఉపసర్పంచ్ ఎండీ రహీం తదితర నాయకులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



# మాల మహానాడు స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా మధుకర్



**ప్రజాపక్షం/మంచిర్యాల:** తెలంగాణ మాల మహానాడు స్టేట్ వర్కింగ్ ప్రెసి డెంట్ గా పొట్ట మధుకర్ నియమితుల య్యారు. శనివారం మంచిర్యాల పట్ట ణంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయనకు తెలంగాణ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు బూర్గుల వెంకటేశ్వర్లు నియామక పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాల సాధన, దళితుల అభ్యు న్నతి, హక్కుల కోసం నిరంతరం పనిచేయనున్నట్లు తెలిపారు. జిల్లా అధ్యక్షులు కుంభాల రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

# ముధోల్‌లో ఫ్లాగ్ మార్చ్



**ప్రజాపక్షం/ముధోల్:** బైంసా ఏఎస్పి కాంతిలాల్ పాటిల్ సుభాష్ పర్యవేక్షణలో ముధోల్ సిఐ మల్లేష్,ఎస్సై సాయికిరణ్,సి.ఆర్.పి.ఎఫ్ బలగా లతో మండల కేంద్రంలో శనివారం ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు.ఇట్టి ఫ్లాగ్ మార్చ్ ముధోల్ ప్రధాన వీధుల గుండా సాగింది.ప్రజల భద్రతకు పోలీసు లున్నారనే సందేశాన్ని తెలపడానికి ఫ్లాగ్ మార్చ్ నిర్వహించినట్లు ఏఎస్పి పాటిల్ వెల్లడించారు. అదే విధంగా రానున్న ఎన్నికలను దృష్టిలో ఉంచు కుని ఎక్కడ అవాంచనీయ ఘటనలు ఉత్పన్నం కాకుండా పోలీసులు ప్రతి నిత్యం పటిష్ట నిఘా ఉంచనున్నట్లు తెలిపారు.ప్రజలు సైతం శాంతి భద్రతలు కాపాడడంలో పోలీసులకు సహకరిం చాలని కోరారు.పార్లమెంట్ ఎన్నికలున్న నేప థ్యంలో రానున్న రెండు నెలలు అత్యంత ప్రతిష్టా త్మకమని ప్రజలు చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడ వద్దని సూచించారు. శాంతి భద్రతలను కాపాడ డానికి పోలీసులను ఆశ్రయించాలని విన్నవిం చారు.ఈ కార్యక్రమంలో పోలీస్,సి.ఆర్.పిఎఫ్ బలగాలతోసుమారు 60 మంది పాల్గొన్నారు.

# గ్రామీణ వైద్యులు తమ పరిమితికి మించి వైద్య సేవలు అందించరాదు

**ప్రజాపక్షం/ మంచిర్యాల ప్రతినిధి :** జిల్లాలోని గ్రామీణ వైద్యులు (ఆర్ఎంపి, పిఎంపి)లు తమ పరిమితికి మించి వైద్య సేవలు అందించకూడదని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. జి. సి. సుబ్బారాయుడు అన్నారు. శని వారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యా లయాల భవన సమావేశ మందిరంలో వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో అందిస్తున్న సేవలు, గ్రామీణ వైద్యులు అందించవలసిన సేవలపై జిల్లాలోని ఆర్ఎం పి, పిఎంపి లతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సంద ర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మాట్లాడుతూ గ్రామీణ వైద్యులు తమ పరిధిలో వైద్య సేవలు అందించా లని, పరిమితికి మించిన వైద్యం చేయకూడదని తెలి పారు. గ్రామీణ వైద్యులు వైద్యం అందిస్తున్న కేంద్రంపై ప్రథమ చికిత్స కేంద్రం అని ఉండాలని, ఈ ప్రథమ చికిత్స కేంద్రంలో పడకలు ఉండకూడదని, ఎలాంటి నమూనా మందులు ఉండకూడదని, ఎలాంటి యాంటి బయాటిక్స్ వినియోగించకూడదని తెలిపారు. వైద్యులు నిబంధనలు ఉల్లంఘించినట్లయితే క్రమశిక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్ర మంలో వైద్యులు శివప్రతాప్, జిల్లా మాస్ మీడియా అధి కారి బుక్క వెంకటేశ్వర్లు, తెలంగాణ ఆర్ఎంపి, పిఎంపి సంక్షేమ సంఘం, అనుభవ వైద్య సంఘం ప్రతినిధులు, జిల్లాలోని 18 మండలాల నుండి మారుమూల ప్రాంతా లలో పని చేస్తున్న 285 మంది గ్రామీణ వైద్యులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# తప్పించుకుని తిరుగుతున్న నిందితుడు అరెస్ట్

**ప్రజాపక్షం/మంచిర్యాల క్రైం :** మంచిర్యాల జిల్లా కేంద్రంలోని మార్క్స్ షాపింగ్ మాల్ వద్ద ఈ నెల 6వ తేదీ రాత్రి సమయంలో రిటైర్డ్ సింగరేణి ఉద్యోగి బొప్పు మల్లేష్ అను వ్యక్తిని కిడ్నాప్ చేసి కొట్టి కత్తితో బెదిరించి రూ. 4 వేలు, వాచీ దొంగలించుకుపోయిన కేసులో తప్పించుకొని తిరుగుతున్న మరొక నిందితుడు ధారంగుల రాజకుమార్ అలియాస్ రాజును శనివారం అరెస్ట్ చేసినట్లు పట్టణ సిఐ బన్సీలాల్ తెలిపారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ నింది తుని వద్ద రూ. 2 వేలు స్వాధీనం చేసుకున్నామని, నిందితుడు రాజుపై గతంలో మర్డర్ కేసు, కొట్లాట కేసులు ఉన్నట్లు తెలిపారు.

# మద్యం పట్టివేత



**ప్రజాపక్షం/కడం:** మండలంలోని నచ్చాన్ ఎల్లాపూర్ గ్రామంలో వేముల శ్రీనివాస్ వ్యక్తి కిరాణా దుకాణం నుడుపు తున్నాడు,దుకాణంలో పోలీసులు తనిఖీలు నిర్వహించగా సుమారుగా 35 లీటర్ల మద్యం దీని విలువ 20వేల రూపాయలకు ఉంటుదని స్వాధీనం చేసుకుని పోలీస్ స్టేషన్ తీసుకోవచ్చి కేసు నమోదు చేసి దార్యాప్తు చేస్తున్నా మని కడెం ఎస్సై తెలియజేశారు.

# పటేల్ యూత్ గర్జన సభను విజయవంతం చేయాలి



**ప్రజాపక్షం/ జన్నారం :** మున్నూరు కాపుల ఐక్యతను చాటుతూ ఈనెల 14 న కరీంనగర్ లో జరిగే పటేల్ యూత్ గర్జన సభ విజయవంతం చేయాలని మున్నూరు కాపు నాయకులు, ఎన్ఎస్ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు నీరటి రామ్ ప్రసాద్ పటేల్ కోరారు. శనివారం జన్నారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పటేల్ యూత్ గర్జన సభలో పలు అంశాలపై చర్చ అనంతరం పటేల్ గెజిట్ కోసం గ్రామ స్థాయి నుండి, మండలం, డివిజన్, జిల్లా, స్టేట్ ఆఫ్ గవర్నమెంట్ వరకు గెజిట్ కోసం కావలసిన పత్రాలు, వాటి పూర్తి వివరాలు కూలంకుశంగా చర్చ జరగనుందన్నారు. ఇకనుండి ప్రతి మున్నూరు కాపు కులస్తులకు పటేల్ పేరు తప్పనిస రిగా గెజిట్ తీసుకొస్తామని, అలాగే వివిధ గ్రామాల నుండి హైదరా బాద్ వరకు వెళ్లి చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు వేరువే రుగా వెయ్యి మందితో కూడిన బాలి కల వసతి గృహం ఏర్పాటుకు తీర్మానం చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని మున్నూరు కాపు యువకులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. పార్టీలు మున్నూరుకాపు సమాజాన్ని కేవలం ఓటు బ్యాంక్ గా మాత్రమే వాడుకొని వదిలేస్తున్నాయని, అది మారాలని యువత ముందుకు వచ్చి మార్పుకోసం కృషి చేయాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు.

# చింతగూడ కోయవాగులో నేడు అంబేద్కర్ జయంతి వేడుకలు

**ప్రజాపక్షం/కాగజ్‌నగర్‌రూరల్:** భారత రాజ్యాంగ నిర్మాత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలను కాగజ్ నగర్ మండలంలోని చింతగూడ కోయ వాగు గ్రామంలో ఈ నెల 14వ తేదీ ఆదివారం రోజున నిర్వహించను న్నట్లు నిర్వహణ కమిటీ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 8 గంటలకు పంచశీల్ జెండా ఆవిష్కరణ, మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం ఉంటుందని అదేవిధంగా జయంతి పురస్కరిం చుకొని సాయంత్రం మూడు గంటల నుండి చింతగూడ నుండి ర్యాలీ ప్రారంభమై కాగజ్ నగర్ పట్టణంలోని అంబేద్కర్ చౌక్ వరకు కొనసా గుతుందని తెలిపారు. ఈ కార్యక్రమాలకు అధికారులు, ప్రజా ప్రతిని ధులు, సంఘాల నాయకులు, అంబేద్కర్ వాదులు, ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని వారు కోరారు.

# వడ్డీ వ్యాపారుల ఇళ్లపై పోలీసుల దాడులు

**ప్రజాపక్షం/ధర్మపురి :** జగిత్యాల జిల్లా ధర్మపురి పట్టణంలో శనివారం లైసెన్స్ లేకుండా వడ్డీ వ్యాపారం నిర్వహి స్తున్న వ్యాపారులపై జిల్లా ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు డీఎస్పి రఘు చందర్ పర్యవేక్ష ణలో రెండు పోలీసు బృందాలు దాడులు జరిపి, రూ.లు 6.3 లక్షల నగదు, 65 ప్రామిసరీ నోట్లు, 23 బాండ్ పేపర్లు స్వాధీనం చేసుకుని 9 మందిపై కేసు నమోదు చేసినట్లు ధర్మపురి సిఐ రాం నర్సింహరెడ్డి తెలి పారు. సిఐ రాం నర్సింహరెడ్డి ఆధ్వర్యంలో ఎస్సైలు ఉమాసాగర్, ఎం. శ్రీధర్ రెడ్డి, సిబ్బం దితో దాడులు జరపగా ఎలాంటి అనుమతులు లేకుండా సామాన్య ప్రజలకు ప్రామిసరి నోట్స్‌పై సంతకాలు తీసుకుని డబ్బులు ఇస్తూ అధిక వడ్డీ వసూలు చేయడంతో పాటు అక్రమంగా చిట్టీలు నడిపిస్తున్న సదరు 9 మంది వ్యక్తులపై కేసులు నమోదు చేసినట్లు సిఐ తెలిపారు. లైసెన్స్ లేకుండా నగదు చెలామణి చేస్తే మనీ ల్యాండ రింగ్ యాక్ట్ ప్రకారం కేసులు నమోదు చేయడం జరుగుతుందని సిఐ హెచ్చరించారు.



# కక్ష సాధింపులపై ఎస్‌జిటిల ఆగ్రహం



**ప్రజాపక్షం/కరీంనగర్:** కరీంనగర్‌లోని ఎల్ఎండి కాంప్లెక్స్ పరిధిలోని ఉపాధ్యాయుల జీతాల బిల్లులు రూ.10 లక్షలు అక్రమంగా వినియోగించుకున్నారని ఆరోపణలు ఎదుర్కొంటున్న అధికారి రాజభాను చంద్రప్ర కాష్ ఏడాది మొత్తం గాలికొదిలేసి పరీక్షల సమయంలో ఫిర్యాదు చేసిన పాఠశాలలను అక్కడి ఉపాధ్యాయులను భయభ్రాంతులను గురిచేసే ప్రక్రియను తీవ్రంగా ఖండి స్తున్నామని ఎస్‌జిటి ఉపాధ్యాయ వర్గం పేర్కొంది. నవం బర్ 2021, జనవరి 2022 వేతనానికి సంబంధించిన చలాన్లు ఏప్రిల్ 2024లో చెల్లించి పాక్షిక అందులైన జూనియర్ అసిస్టెంట్ మీద నెట్టడమే కాకుండా ఉపాధ్యా యులను భయభ్రాంతులకు గురిచేసి ఫిర్యాదు వెనక్కి తీసుకునేలా చేయడం, రాష్ట్ర అధ్యక్షుడిగా తన పరపతిని , పరిచయాలను ఉపయోగించి విచారణ వాయిదా వేయించడం పిరికి పదం చర్యలుగా భావిస్తున్నట్లు పేర్కొ న్నారు. సచ్ఛీలతను నిరూపించుకోకుండా పర్యవేక్షించే నైతిక హక్కు ఆ అధికారికి లేదని, నిజాయితీగా ఎదర్కో వాలని, తన నిర్దోషిత్వాన్ని రుజువు చేసుకోవాలన్నారు. కక్ష సాధింపు చర్యలకు పాల్పడదాన్ని ముక్తు తిరుపతి రెడ్డి, బుర్ర శ్రీనివాస్, దాసరి శ్రీధర్, కరివేద మహిపాల్ రెడ్డి, రేవెల్లి తిరుపతి, కరుణాకర్, శేఖర్, శారదా రెడ్డి, మంజుల, సురేఖ; రమ, జయశ్రీ, లక్ష్మారెడ్డి, మహేష్, తదితరులున్నారు. ఎంతవో శ్రీనివాస్ రెడ్డిని ఆస్పత్రిలో పరామర్శించారు.

# తండ్రి జ్ఞాపకార్థం 'స్పోర్ట్స్ ఫెస్ట్' నిర్వహణ

**ప్రజాపక్షం/కరీంనగర్ టౌన్:** హమ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో స్థానిక హౌజింగ్ బోర్డు కాలనీ గాయత్రీ నగర్‌లోని బాల కుటీర్‌లో సరస్వతి శిశుమందిర్ పాఠశాలలో విద్యార్థు లకు స్పోర్ట్స్ ఫెస్ట్ నిర్వహించారు. గత ఐదు రోజులుగా వివిధ రకాల ఇండోర్ గేమ్స్‌ను ఆటల్లో గెలు పొందిన 24 మంది విద్యార్థులకు శనివారం బహుమతులను అందజే సినట్లు సంస్థ వ్యవస్థాపకుడు ధనపురి సాగర్ తెలిపారు. కార్యక్ర మంలో ధనపురి సత్యమ్మ, శ్రీనయన్ పటేల్, చెస్ కోచ్ కనకయ్య, ట్రైనర్ శ్రీనివాస్ తదితరులున్నారు.



# పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత



**ప్రజాపక్షం/సుల్తానాబాద్:** పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యతగా వ్యవహరించాలని మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు అన్నారు. శనివారం మున్సిపల్ పరిధిలోని 13,14వ వార్డు(పూసల )ల లో పరిసరాల పరిశుభ్రత కార్యక్రమాన్ని చేపట్టి కాలనీలో పర్యటించారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ కాలనీలు శుభ్రంగా ఉంటే ఎలాంటి రుగ్మతలు దరి చేరవని ప్రతి ఒక్కరూ విధిగా తడి పొడి చెత్తను వేరుచేసి మునిసిపల్ వాహనం తో వచ్చిన సిబ్బందికి అందించాలని కోరారు, మురుగు కాలువలలో చెత్త చెదారం వేయవద్దని ప్లాస్టిక్ గాజు సీసాలు ఇతరత్రా నిలువ చేసి సిబ్బందికి అందించాలని అన్నారు, విధిగా ప్రతి ఒక్కరు సహకరించి సుల్తానాబాద్ మున్సిపల్ ను స్వచ్ఛ మున్సిపల్ గా మార్చేందుకు సహకరించాలని కోరారు, అనంతరం పూసాలలో బొడ్రాయి కోసం చేస్తున్న పనులను పర్యవేక్షించారు, అలాగే మున్సిపల్ మంచినీటి ట్యాంక్ ను పరిశీలించి ట్యాంకు వద్ద పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించాలని మున్సిపల్ సిబ్బందికి ఆదేశించారు, వాటర్ ట్యాంక్ పరిసరాలను ఎప్పుడు శుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో 14వ వార్డు కౌన్సిలర్ గుర్రాల శ్రీనివాస్ తోపాటు కాలనీవాసులు పలువురు పాల్గొన్నారు.

## ఆర్టీసి అవగాహన సదస్సు...




**ప్రజాపక్షం/నర్సాపూర్:** మండలంలోని గొల్లమాడ గ్రామంలో ఆర్టీసీ వారు సమయ పాలన ఆర్టీసీ కలిపిస్తున్న పథకాల గురించి గ్రామములో ప్రయాణికులు ఆర్టీసీ పైన చూపుతున్న ఆధారణ గురించి గ్రామ సభ ఏర్పాటు చేసి మాట్లాడడం జరిగింది.కొద్ది రోజుల క్రితం నుండి మీ గొల్లమాడ బస్సుకు కూడా జి.పి.ఎస్ సిస్టమ్ ఏర్పాటు చేశామని మీ బస్సు ఇప్పుడు ఎక్కడుందో తెలుసు కోవచ్చని ఎంత సేపట్లో మన గ్రామానికి బస్సు వస్తుందని తెలుసు కోవచ్చని గ్రామములో అందరు మీ అన్ రైడ్ ఫోన్లో గమ్యం ఆప్ వేసుకోవాలని ఆర్టీసీ సూపర్ వైజర్ ఎల్.నర్సయ్య సూచించారు.అలాగే రోడ్డు భద్రత గురించి వివరించారు.ఎదుటి వాహనాలను దృష్టిలో పెట్టుకొని వాహనాలను నడపాలని అజాగ్రత్తగా,అప్రమత్తంగా వాహనాలు నడిపి ప్రాణాలపైకి తెచ్చోకోవద్దని,వాహనాల పై వెళ్తే ఇంటికి వచ్చేవరకు మన కుటుంబ సభ్యులు ఎదిరిచూస్తారు.వారు మనపై కన్న కలలను వమ్ము చేయొద్దని రోడ్డు నియమ నిబంధనలు పాటించలని సూచించారు. కార్యక్రమములో వి.డి.సి సభులు గ్రామప్రజలు ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.

## వడ్డీ వ్యాపారుల ఇళ్లలో పోలీసుల సోదాలు



**ప్రజాపక్షం / ఇబ్రహీంపట్నం :** ఇబ్రహీంపట్నం మండలంలోని అధిక వడ్డీ వసూలు చేసే వ్యాపారస్తుల ఇళ్లలో పోలీసులు శనివారం సోదాలు చేశారు. ఎస్ఐ అనిల్ తెలిపిన వివరాల ప్రకారం ఇబ్రహీంపట్నం మండలంలోని గోధూర్ గ్రామానికి చెందిన బండి పురుషోత్తం వద్ద 17 ప్రామిసరీ నోట్, బ్లాంక్ చెక్ వీటి మొత్తం విలువ 8,33,000రూ.లు ఉంటుందన్నారు. స్థానిక పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామమైన సత్తక్కపల్లి గ్రామానికి చెందిన ఆరెల్ల రాజు గౌడ్ వద్ద ప్రామీసరి నోట్స్ 17, మొత్తం వాటి విలువ 38,14,370 ఉన్నట్లు తెలిపారు. వాటిని సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

## బిఆర్ఎస్ నుంచి బిజెపిలో చేరికలు



**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి:** కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలంలోని మొలంగూర్‌లో బారీ మొత్తంలో కాంగ్రెస్‌లో చేరారు. గత రెండు రోజుల క్రితం కరీంపేట, ఆర్కండ్ల సర్పంచ్ భర్త చెర్ల శ్రీనివాస్‌తో పాటు భారీ సంఖ్యలో యువకులు టిఆర్ఎస్ నుంచి బిజెపిలో చేరారు. శనివారం మెట్టుపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఆస్ గ్రామ అధ్యక్షుడు, ఎంపిటిసి కొయ్యడ శోభారాణి భర్త కొయ్యడ కుమార్ యాదవ్‌తో పాటు బిఆర్ఎస్ పార్టీ నాయకుడు, బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ ఎంపి బండి సంజయ్ సమక్షంలో బిజెపిలో చేరారు. ఈ సంధర్భంగా బండి సంజయ్ వారిని కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో మాజీ వార్డు సభ్యులు మాడ శ్రీకాంత్ రెడ్డి, చిప్పబత్తిని శ్రావణ్ కుమార్, కొత్తసారయ్య, మాడ రవీందర్ రెడ్డి, కొండపాక రాజయ్య, కానుగంటి నారాయణ రెడ్డి, కొక్కొండ నరేందర్, ఇట్టవేణి రాజయ్య, ఊకంటి తిరుపతి, తాటికొండ సంపత్, సూరం రాజంబాబు, బోనగిరి ప్రవీణ్, ఆర్కండ్ల గ్రామానికి చెందిన నెదురు అనిల్ తదితరులున్నారు.

## పెద్దపల్లి ఎంపిగా గెలిపిస్తే అభివృద్ధి చేసి చూపిస్తా



**ప్రజాపక్షం/పెగడపల్లి:** పెద్దపల్లి ఎంపిగా గెలిపిస్తే అభివృద్ధి చేసి చూపిస్తానని , గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు కృషి చేయాలని బిఆర్ఎస్ పార్టీ పెద్దపల్లి ఎంపి అభ్యర్థి మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. జగిత్యాల జిల్లాలోని పెగడపల్లి మండల కేంద్రంలో కొప్పుల ఆశ్వర్ శనివారం పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శ్రీ రాజ రాజేశ్వర స్వామి ఆలయాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ప్రజలను కలుసుకుని ఓటు వేయాలని అభ్యర్థించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇచ్చిన హామీలు అమలు చేయడం లేదని దుయ్యబట్టారు. రైతులకు తీవ్రంగా అన్యాయం చేశారని మండిపడ్డారు. అబద్దాల హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం నిలబెట్టుకోకపోగా మోసం చేస్తోందన్నారు. కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్‌లు ఓరుగంటి రమణా రావు, మంత్రి వేణుగోపాల్, వైస్ ఎంపిపి గాజుల గంగాధర్, నాయకులు గోలి సురేందర్‌రెడ్డి, ఇరుగురాల ఆనందం, సాగ శ్రీనివాస్, తోట మోహన్ రెడ్డి, కొమురవెల్లి ఆనందం, మాదారపు కర్ణాకర్ రావు, బొమ్మెన స్వామి, కోరుకంటి రాజేశ్వర్ రావు, బండి వెంకన్న, బాలసాని శ్రీనివాస్, నేరెళ్ల గంగాధర్, రాజు ఆంజనేయులు, జిట్టబొయిన కొండయ్య, తిరుమణి నరసింహారెడ్డి, తోడేటి లోకేష్, గుర్రం తిరుపతి రెడ్డి, ఏడుమ్యాకల పద్మ, తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఎంళ్లు మారినా రైతుల గోస మారదా?



**ప్రజాపక్షం/వీణవంక:** ధాన్యం కొనుగోళ్లు ప్రారంభించామని చెబుతున్న ప్రభుత్వం జిల్లాలో ఇప్పటి వరకు ఒక్క గింజ కొనుగోలు చేయకపోవడం అధికారుల డొల్ల తనానికి నిదర్శనం కాదా? అని వీణవంకం మండలానికి చెందిన యువరైతు హరీష్ వర్మ పేర్కొన్నారు. ఓ పక్క వాతావరణ శాఖ వర్షం సూచనలు ఉండగా రైతులను తొందర పెడుతుంటే పండించిన పంటను ఎలా అమ్ముకోవాలో తెలియక తికమక పడుతున్నారని, రూ.1800 క్వింటాలు చొప్పున పచ్చి వడ్ల కింద లెక్క కడుతూ ఒక ట్రాక్టర్ ట్రిప్పు లోడుకు25 నుంచి 30 కిలోలు కట్టింగ్ చేస్తూ రైతులను తీవ్రంగా అన్యాయం చేస్తున్నారని వాపోయారు. పండించిన పంటకు బోనస్ ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం ఇప్పటికీ దాని ఊసే లేదన్నారు.ప్రభుత్వాలు మారినా రైతుల గోస మారడం లేదని, రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో బోనస్ ఇస్తామని మోసం చేసిన రాష్ట్ర ప్రభుత్వాన్ని బొందపెట్టాలని, నల్ల చట్టాలను తీసుకొచ్చి మతోన్మాదాన్ని రెచ్చగొడుతున్న బిజెపిని గద్దె దించేందుకు రైతులంతా ఏకం కావాలని పిలుపునిచ్చారు.

## ఎంఎల్ఏ సత్యంకు ఆహ్వానం



**ప్రజాపక్షం/మల్యాల:** ఏప్రిల్ 14న జరిగే భారతరత్న డాక్టర్ బాబసాహెబ్ అంబేద్కర్ 133వ జయంతి మహోత్సవ కార్యక్రమానికి రావాలని స్థానిక ఎంఎల్ఏ మేడిపల్లి సత్యంను జయంతి కమిటీ చైర్మన్ మేక లక్ష్మ ణ్ ఆహ్వానం పలికారు. దీనికి సానుకూలంగా ఎంఎల్ఏ స్పందించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దొంగ ఆనందరెడ్డి, మాజీ ఎంపీపీ దారం ఆదిరెడ్డి, మాజీ సర్పంచ్‌లు బత్తిని శ్రీనివాస్‌గౌడ్, జనుప హన్మండ్లు, మండల అంబేద్కర్ సంఘం మాజీ అధ్యక్షులు మల్యాల ఈశ్వర్, మునుగురి లక్ష్మ ణ్, ఎస్సీ సెల్ అధ్యక్షులు శనిగారపు తిరుపతి, మారంపల్లి గంగాధర్, మిస్త్రీ శ్రీన్, మోతుకుల నర్సయ్య, పూదురి గంగస్వామి, నక్క అనిల్, సైదల అంజయ్య, కట్కూరి ప్రశాంత్, దొనకొండ రమేష్, ముప్పారపు రవి, శాంతి తదితరులు ఉన్నారు

## కాంగ్రెస్‌లో చేరిక...

**ప్రజాపక్షం/జగిత్యాల ప్రతినిధి:** జగిత్యాల పట్టణంలోని జీవన్‌రెడ్డి నివాసంలో ఇందిరాభవ్‌లో మాజీ కౌన్సిలర్ లైశెట్టి వెంకన్న నిజమాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జీవన్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.

## 15,16 తేదీలలో ఏఐవైఎఫ్ రాష్ట్ర స్థాయి కన్వెన్షన్ జయప్రదం చేయండి

**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి:** భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) రాష్ట్ర సమితి ఆద్వర్యంలో ఈ నెల 15, 16 తేదీలలో హైదరాబాద్ హిమాయత్ నగర్‌లోని సత్యనారాయణ రెడ్డి భవన్‌లో రెండు రోజుల పాటు రాష్ట్ర స్థాయి కన్వెన్షన్ విజయవంతం చేయాలని ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులుఉల బోనగిరి మహేందర్, బ్రాహ్మణపల్లి యుగందర్‌లు ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. యువజన రంగంంపై పాలకులు అవలంభిస్తున్న విధానాలపై, నిరుద్యోగ సమస్యపై కన్వెన్షన్‌లో విస్తృతమైన చర్చలు జరపనున్నట్లు తెలిపారు. ప్రస్తుతం దేశంలో పార్లమెంటు ఎన్నికలు సమీపిస్తున్న నేపధ్యంలో కన్వెన్షన్ ఎంతో ప్రాముఖ్యతను సంతరించుకోనున్నట్లు పేర్కొన్నారు. ఈ రాష్ట్ర స్థాయి కన్వెన్షన్‌కు జిల్లా నుంచి యువతీ, యువకులు అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు.

## అక్రమంగా ఇసుకను తరలిస్తే చర్యలు తప్పవు

**ప్రజాపక్షం/పెగడపల్లి:** అక్రమంగా ఇసుకను తరలిస్తే చర్యలు తప్పవని పెగడపల్లి ఎస్ఐ జాడి రామకృష్ణ తెలిపారు. జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలంలోని ఆరవెల్లి, మద్దుల పల్లి గ్రామాలకు చెందిన ట్రాక్టర్ యజమానులు లాభార్జనే ధ్యేయంగా ఆరవెల్లి, దోమల కుంట గ్రామాలలోని వాగులలో నుంచి రెండు ట్రాక్టర్లలో అక్రమంగా ఇసకను తరలిస్తుండగా శనివారం పట్టుకుని, రెండు ఇసుక ట్రాక్టర్లను పోలీస్ స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేసినట్లు పెగడపల్లి ఎస్ఐ రామకృష్ణ తెలిపారు.

## భక్తి శ్రద్ధలతో ఏకదశ దీక్షలు



**ప్రజాపక్షం/ ఆసిఫాబాద్ :** జిల్లాకేంద్రంలోని కేస్లాపూర్ వీరంజనేయ స్వామి ఆలయంలో ఏకాదశ దీక్ష మాలధారనలో సుమారు 350 మంది భక్తులు శనివారం దీక్షలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు వొజ్జుల శిరీష్ శర్మ, మహేష్ శర్మ, విజయ్ కుమార్ ఆధ్వర్యంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి దీక్ష నియమాలు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి అధ్యక్షులు ధర్మపురి వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి గుండ వెంకన్న, ప్రతినిధులు రాధాకృష్ణ చారి, డాక్టర్ మధు ప్రకాష్ గౌడ్, నారాయణ మూర్తి, ఏకీరాల సతీష్, చెట్లరాజు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ..



**ప్రజాపక్షం/కుంటాల:** మండలంలోని దౌనెల్లి గ్రామనికి చెందిన సయ్యద్ అలీం తల్లి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా శనివారం బిఆర్ఎస్ పార్టీ ఆదిలాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ సమన్వయ కమీటీ సభ్యురాలు డాక్టర్ పడకంటి రమాదేవి పరామర్శించి బాధిత కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు.ఆమె వెంట బి.ఆర్.ఎస్ మండల కన్వీనర్ పడకండి.దత్తాద్రి,తాజా మాజీ సర్పంచ్ హైమద్ పాషా,నిర్మల్ జిల్లా పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పెంటావార్ దశరథ్,మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఖదీర్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీపాదరావు ఆలోచన..ఆశయాలతో ముందుకు వెళ్తాం



**ప్రజాపక్షం/మంథని:** మంథని నియోజకవర్గ అభివృద్ధి...ఈ ప్రాంత పేద ప్రజల సంక్షేమం కోసం పాటు పడిన తన తండ్రి స్వర్గీయ దివంగత మాజీ స్పీకర్ శ్రీపాదరావు ఆలోచన, ఆశయాలతో ముందుకు సాగుతామని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. స్వర్గీయ శ్రీపాదరావు వర్థంతి సందర్భంగా మంథనిపట్టణంలో శ్రీ నృసింహ గార్డెన్‌లో ఏర్పాటు చేసిన వర్థంతిసభ, పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా స్వర్గీయ శ్రీపాదరావు చిత్రపటానికి జ్యోతిప్రజ్వలన చేసి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంత ప్రజల కోసం ప్రాణ త్యాగం చేసిన గొప్పనాయకుడు శ్రీపాదరావు అన్నారు.1999లో తన తండ్రి మరణాంతరం రాజకీయాల్లో వచ్చానని, ఆనాటి నుంచి ఈనాటి వరకు పేద ప్రజల కోసమే పనిచేస్తున్నానని అన్నారు. ముఖ్యంగా పేదవర్గాలకు కూడు గుడ్డ కల్పించాలనే తన తండ్రి ఆశయాలతో ముందుకెళ్తున్నట్లు ఆయన చెప్పారు. అదికారం ఉన్నా లేకున్నా తనతో నడిచి తన కష్టాల్లో పాలు పంచుకున్న ప్రతి కార్యకర్త, నాయకుడికి అండగా నిలుస్తానని ఆయన భరోసా ఇచ్చారు. ఈ ప్రాంత అభివృద్ధి ప్రజాసంక్షేమమే తన లక్ష్యమని, ఆ లక్ష్యాన్ని ఎవరూ ఆపలేరని అన్నారు. ఈనాడు కొంత మంది వీధి కుక్కల్లా మొరుతున్నారని, తన పేరు ఎత్తకుండా పూటగడువదని, అలాంటి వాళ్ల గురించి పట్టించుకోవద్దని, మన లక్ష్యం వైపు మాత్రమే పయనించాలని ఆయన కార్యకర్తలకు సూచన చేశారు. ఈ సమావేశంలో రామగుండం, చెన్నూర్, బెల్లంపల్లి, ధర్మపురి ఎమ్మెల్యేలు ఠాకూర్ మక్కాన్‌సింగ్, వివేక్, వినోద్, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, రామగుండం మేయర్ అనిల్‌కుమార్, ఐఎన్‌టీయూసీ నాయకుడు వెంకట్రావ్, నాయకులు జనక్‌ప్రసాద్, మహాంకాలి స్వామి, శశిభూషన్‌కాచే, ఐలి ప్రసాద్,సదానందం,తొట్ల తిరుపతి యాదవ్, ఐత ప్రకాష్‌రెడ్డి, మంథని మున్సిపల్ చైర్ పర్సన్ పెండ్రు రమ సురేష్‌రెడ్డితో పాటు నియోజకవర్గంలోని ఆయా మండలాల నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు అధిక సంఖ్యలోపాల్గొన్నారు.

## చిత్రలేఖనంలో అలేఖ్య ప్రతిభ..



**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట :** ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల బొప్పాపూర్ గ్రామానికి చెందిన శ్రీరామోజు భాగ్యలక్ష్మి దేవరాజు కూతురు అమూల్య చిత్ర కళా రంగంలో ప్రావీణ్యత సాధిస్తూ అందరిని అబ్బుర పరుస్తుంది. ప్రస్తుతం పదో తరగతి చదువుతోంది.తండ్రి స్వర్ణకారుడు తన వృత్తి కొనసాగిస్తున్నాడు.రాచర్ల బొప్పాపూర్ ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటోంది.బొమ్మలు గీయడంలో అమూల్య తనశైలిని ప్రదర్శిస్తుంది.బొమ్మను చూస్తే చాలు మరబొమ్మను గీస్తోంది.రాజన్నజిల్లా స్థాయిలో ఇటీవలె కళాఉత్సవ్ అనే కార్యక్రమంలో రెండో స్థానంలో నిలిచి అందరి ప్రశంశలు పొందింది.ఉపాద్యాయులు తనతల్లి దండ్రులు బొమ్మలు గీయడంలో ఉన్న ప్రావీణ్యత చూసి మురిసిపోతున్నారు. కళా సరస్వతి, కూచిపూడి నాట్యం లాంటి చిత్రకళా రంగంలో ఉన్న నైపుణ్యతను ఇంకా వెలికితీయాలని కోరుతున్నారు.

## స్వర్గీయ శ్రీపాదునికి" ఎమ్మెల్యేల నివాళులు



**ప్రజాపక్షం/యైటింక్లయిన్‌కాలనీ:** స్వర్గీయ మాజీ అసెంబ్లీ స్పీకర్ దుద్దుల్ల శ్రీపాదునికి రామగుండం, చెన్నూరు, ఎమ్మెల్యేలు నివాళులర్పించారు. స్థానిక కార్పొరేటర్ బి.శంకర్ నాయక్ ఆధ్వర్యంలో రాజీవ్ నగర్ లో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యేలు రాజ్ ఠాగూర్ మక్కాన్ సింగ్, వినోద్, వివేక్, పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి వంశి లు శ్రీపాదుని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పలు నిరుపేద కుటుంబాలకు చెందిన మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రామగుండం కార్పొరేషన్ మేయర్ బంగి అనిల్ కుమార్, టీబీజీకేఎస్ మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ బి. వెంకట్రావు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్వర్గీయ "శ్రీపాదునికి" కాంగ్రెస్ శ్రేణుల నివాళులు



**ప్రజాపక్షం/యైటింక్లయిన్‌కాలనీ:** స్వర్గీయ మాజీ అసెంబ్లీ స్పీకర్, కాంగ్రెస్ పార్టీ అధినేత దుద్దిళ్ల శ్రీపాదునికి పట్టణ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు శనివారం నివాళులు అర్పించారు. శ్రీపాదరావు 25వ వర్ధంతి సందర్భంగా స్థానిక తెలంగాణ కూడలి లో పట్టణ కమిటీ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ శ్రేణులు శ్రీపాదుని చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు పార్టీ నాయకులు ఎంట్లాడుతూ.. నాటి ఉమ్మడి రాష్ట్రంలో పార్టీకి, ప్రజలకు అందించిన సేవలను, అభివృద్ధి కార్యక్రమాలను కొనియాడారు. ఇంకా ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకుడు మారెల్లి.రాజిరెడ్డి, పట్టణ అధ్యక్షుడు జి.రాజేష్, కార్పొరేటర్ బి.శంకర్ నాయక్, రాష్ట్ర పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ రాష్ట్ర కోఇంచార్జీ ఎస్.కె.అక్బర్ అలి, జిల్లా ప్రధాన ఏం.డి.సలా ఉద్దీన్, నాయకులు పోగుల వీరారెడ్డి, జె.దామోదర్ రావు, యాదగిరి తిరుపతి, సాగంటి శంకర్, మార్కండేయులు, లక్ష్మణ్ రావు, కండె రవి, శనిగరం తిరుపతి, మార్క రాజు, దశరథం గౌడ్, ఆర్.కేశవులు, ఆనుమ రాములు, తిరుపతి రెడ్డి, రాజగౌడ్, అబ్బిడి.రాజిరెడ్డి, రాజేశం, పాల్గొన్నారు.

## కాంగ్రెస్ బిసి సెల్ ప్రధాన కార్యదర్శిగా నియామకం



**ప్రజాపక్షం / మల్లాపూర్ :** జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ బిసి సెల్ ప్రధాన కార్యదర్శిగా పాతదామరాజు పల్లి గ్రామానికి చెందిన బోయిని హన్మండ్లు నియమితులయ్యారు. ఇటీవల జరిగిన నియోజకవర్గ స్థాయి కార్యకర్తల మీటింగ్‌లో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి సమక్షంలో జిల్లా అధ్యక్షుడు వెంకటేష్ గౌడ్ చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు. తన నియామకానికి సహకరించిన కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జీ జువ్వాడి నర్సింగరావు, మాజీ ఎమ్మెల్యే కొమిరెడ్డి జ్యోతక్క, రాష్ట్ర సీనియర్ నాయకులు కరం, విజయ్ ఆజాద్, వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ గౌడ్, బిసి సెల్ చైర్మన్ శ్రీకాంత్‌లకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కాగా హనుమండ్లు నియామకం పట్ల పలువురు కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

## దుద్దిళ్ళ శ్రీపాద రావు వర్ధంతి వేడుకలు



**ప్రజాపక్షం/ రామగిరి :** రామగిరి మండలం సెంటినరికాలనీ టౌన్ లో స్వర్గీయ ఉమ్మడి ఆంధ్రపదేశ్ రాష్ట్ర మాజీ స్పీకర్ దుద్దిళ్ళ శ్రీపాద రావు వర్ధంతి సందర్భంగా రామగిరి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రొడ్డ బాపన్న, టౌన్ అధ్యక్షులు కాటం సత్యం కోట రవిందర్ రెడ్డి (ఉపాధ్యక్షులు) RD3&APA, SCHLU INTUC ఆధ్వర్యంలో అలాగే రామాయపల్లి గ్రామంలో మాజీ సర్పంచ్ దేవునూరి రజిత శ్రీనివాస్ ,లద్నాపూర్ గ్రామ శాఖ అధ్యక్షుడు తోగరి చంద్రయ్య ఆధ్వర్యంలో శనివారం శ్రీపాద రావు వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్వర్గీయ శ్రీపాదరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వర్గీయ శ్రీపాదరావు పేదల పెన్నిధిగా అందరి వాడిగా అజాత శత్రువుగా అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేసిన గొప్ప మహనీయుడని ఆయన చేసిన సేవలు కొనియాడారు. ఈ కార్యక్రమం లో ఎంపీపీ ఆరెల్లి దేవక్క కొమురయ్య గౌడ్, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు తోట చంద్రయ్య, మాజీ సర్పంచ్ తీగల సమ్మయ్య , ఏల్లే రామ్మూర్తి, వనం రామచంద్రరావు, మండల కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఖండే పోషం, బండారి సదానందం, కొరకొప్పుల తులసి రామ్ గౌడ్, రామిండ్ల మనోహర్, ఎంపీటీసీలు కొప్పుల గణపతి, మహేష్, అడ్లూరి ప్రవీణ్, కొలిపాక సారయ్య, రామారావు, ఉడుత శంకర్, పి.వి గౌడ్, సిద్ధం మురళీకృష్ణ, నరేష్ యాదవ్ దేవునిరి రాజేష్, బాహు రాజమల్లు, సిద్ధం రామ్ నారాయణ, రామగిరి మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అన్ని విభాగాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ వడ్డీ వ్యాపారులపై పోలీసుల దాడులు

**ప్రజాపక్షం / మల్లాపూర్ :** ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా వడ్డీ వ్యాపారం చేస్తున్న వ్యక్తుల ఇళ్లపై ఎస్ఐ కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా శనివారం మొగిలిపేట రేగుంట గ్రామంలో వడ్డీ వ్యాపారం చేసే వ్యక్తుల ఇళ్లలో దాడులు చేపట్టగా మొగిలిపేట గ్రామంలోని వడ్డీ వ్యాపారి పోలీసులకు సహకరించడంతో సదరు వ్యాపారి కార్యాలయాన్ని సీజ్ చేసినట్లు సమాచారం. కాగా దాడులపై పోలీసులు పూర్తి స్థాయి వివరాలను వెల్లడించాల్సి ఉంది.

## సుందరం ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆలయం వద్ద అన్నదానం



**ప్రజాపక్షం/రామగిరి :** పెద్దపల్లి జిల్లా కమాన్పూర్ మండలంలోని గుండారం గ్రామపంచాయతి పరిధిలోని రాజాపూర్ లో శ్రీ భక్త ఆంజనేయస్వామి సహిత శివపంచాయతన సహిత నవగ్రహ సుబ్రహ్మన్యేయేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవంలో భాగంగా శనివారం సుందరం ఫౌండేషన్ ఫౌండర్ బోనాల వెంకటస్వామి ఆధ్వర్యంలో సుంకు రాంచందర్, బండి రోహిత్ మరియు సముద్రాల రాజేందర్ సహకారంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమంలో దేవాలయ ధర్మకర్త ముకుంద రాజన్నస్వామితో పాటు దేవాలయ ప్రతిష్ట కమిటీ భక్తజన బృందం, బోనాల మల్లయ్య, కొట్టె పెద్ద సత్యం, చిన్న సత్యం, గడ్డి రమేష్,గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గుడినిర్మాణానికి విరాళాలు..



**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట:** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రలంలోని శ్రీవేణుగోపాల స్వామి పునర్నిర్మాణానికి ఎవరికి తోచినంత వారు విరాళాలు పోగు చేస్తున్నారు.దీనిని రాజకీయం చేయకుండా గుడి నిర్మాణానికి కంకణ బధ్ధులై పని చేయాలని ఆలయకమిటి చైర్మెన్ గడ్డం జితెందర్,వైస్ గంటవెంకటేష్‌గౌడ్ పేర్కొన్నారు.నేవూరి ప్రమీల సురెందర్‌రెడ్డికూతురు సౌజన్యరెడ్డి ల జ్ఞాపకంగా యాభైవేలు అందించారు.నిర్మాణ అనంతరం కుటుంభ సభ్యుల పేర్లు శిలాపలకం పై ముద్రణ జరుగుతుందన్నారు.హైదరాబాద్‌లో స్థిరపడ్డ ఎల్లారెడ్డిపేట వాస్తవ్యులు ముప్పవరపు ప్రభాకర్‌రావ్ పదివేల నూట పదహారు.సాయిబాబా గుడి అర్చకులు గుండయ్యశర్మ,డాక్టర్ అమరెందర్ రెడ్డి విరాళం ఇవ్వగా చందాలు మొత్తం లక్షరూపాయల వరకు పోగయ్యయని ఆలయకమిటీ తెలిపింది.ఆలయ నిర్మాణం సాధ్యమైనంత మేరకు పూర్తి చేసుకుందామని జిల్లా బీఆర్ఎస్ అద్యక్షులు సామాజిక మాద్యమం ద్వార విరాళానికి సహకరించిన వారికి అభినందనలు తెలిపారు.వేణుగోపాల స్వామి ఆశీస్సులతో ముందుకు వెళదామన్నారు.కార్యదర్శి ఒగ్గుబాలరాజు,బండారిబాల్ రెడ్డి,పందిర్ల శ్రీనివాస్‌గౌడ్,లింగాలదాసు విరాళాల సేకరణలో ఉన్నారు.

## బిఆర్ఎస్ ఎంపి అభ్యర్థి ప్రచారం



**ప్రజాపక్షం/ఇబ్రహీంపట్నం :** జగిత్యాల జిల్లా కోరుట్ల నియోజకవర్గ పరిధిలోని ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో శనివారం నిజామాబాద్ బిఆర్ఎస్ ఎంపి అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కోరుట్ల ఎమ్మెల్యే డా. సంజయ్‌తో కలిసి ప్రచారంలో పాల్గొన్నారు. గత ప్రభుత్వం చేసిన అభివృద్ధి పథకాలను ప్రజలకు వివరించారు. అనంతరం ధర్మారం స్వామి గుట్ట వద్ద ఉన్న కళ్యాణ మండపంలో మండలంలోని ముఖ్య నాయకులతో సమావేశం అయ్యారు. ఈ కార్యక్రమంలో జెడ్పి చైర్‌పర్సన్ దావ వసంత, మాజీ ఎమ్మెల్యేఎమ్మెల్యే విద్యాసాగర్ రావు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.